క్లుప్తంగా

కొనుగోలు కేంద్రం పరిశీలన



ధాన్యాన్ని పరిశీలిస్తున్న డీసీవో రామకృష్ణ

సాక్షి స్పందన

బోయినపల్లి: బోయినపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం డీసీవో రామకృష్ణ సందర్శించారు. 'కొనుగోళ్లలో జాప్యం.. తడిసిన ధాన్యం' అనే శీర్షికన బుధవారం సాక్షిలో ప్రచురితమైన కథనానికి స్పందించారు. గన్నీ బ్యాగ్స్ అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. సెంటర్‌లో ధాన్యం కొనుగోళ్లు త్వరగా పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట సీఈవో నరేశ్, రైతులున్నారు

మధ్యాహ్న భోజనం తనిఖీ

వీర్నపల్లి: మండలకేంద్రంలోని కేజీబీవీ, ఆదర్శ పాఠశాలలను మండల విద్యాధికారి తుమ్మ శ్రీనివాస్ తనిఖీ చేశారు. భోజన పదార్థాల నాణ్యతను పరిశీలించి, శుభ్రత పాటించాలన్నారు. వెంట సీఆర్పీ మహేందర్ పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: మండంలోని నేరెళ్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి భూక్య రాజు సందర్శించారు. ఈ సందర్భంగా వంట గదిని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. హెచ్ఎం ప్రభాకర్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

అడవుల పెంపకానికి కృషిచేయాలి



మాట్లాడుతున్న ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కల్పనా దేవి

వీర్నపల్లి: ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా అటవీశాఖ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాల 8వ తరగతి విద్యార్థులు, గర్జనపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కల్పనా దేవి, ఖలీలుద్దీన్ బుధవారం చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్‌లు మాట్లాడారు. అడవుల పెంపకానికి కృషి చేయాలన్నారు. అంతకుముందు విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ తీశారు. అనంతరం పోటీల విజేతలకు బహుమతులు అందించా రు. ప్రధానోపాధ్యాయుడు, శ్రీనివాస్, గజన్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ అజీమొద్దీన్, స్ట్రైకింగ్ ఫోర్స్ ఆఫీసర్ ఎఫ్ఎస్‌వో భూలక్ష్మి, ఎఫ్ ఎస్‌వో పద్మలత, రంజిత్ కుమార్, సకరం , ఎఫ్‌బీవో కిరణ్‌కుమార్, ఆఫీసర్లు వేణు, క్యాంపు సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సన్మానం



సన్మానిస్తున్న రైతుమిత్ర సంఘం నాయకులు

కోనరావుపేట: మండలంలోని నిజామాబాద్ మార్కెట్ కమిటీ పాలకవర్గానికి నాగారంలో రైతుమిత్ర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్‌చైర్మన్ తాళ్లపెల్లి ప్రభాకర్, డైరెక్టర్లు అప్పాల భూషణం, నాయిని ప్రభాకర్‌రెడ్డిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో రైతుమిత్ర సంఘం అధ్యక్షుడు దుంపెట నాగరాజు, కాంగ్రెస్ నాయకులు బొమ్మెన భాస్కర్ రావు, సైండ్ల నాగరాజు, శ్రీనివాస్, మల్లయ్య, చంద్రయ్య, అంజయ్య, ప్రకాశ్, భూమయ్య, మధు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులు కక్ష సాధింపు మానుకోవాలి

తంగళ్లపల్లి: నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు కక్ష సాధింపు రాజకీయాలకు పాల్పడుతున్నారని, బీఆర్ఎస్ నాయకులపై అక్రమకేసులు పెట్టి అరెస్టులు చేస్తున్నారని బీఆర్ఎస్ నాయకుడు గుండు ప్రేమ్‌కుమార్ అన్నారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. ప్రభుత్వంలో ఉంటే పనులు చేయాలని విమర్శించారు. బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బొల్లి రామ్మోహన్ అరెస్టు చేసినంత మాత్రాన దోషి కాదన్నారు. బీఆర్ఎస్ నాయకులపై అవాకులు చెవాకులు పేలితే చూస్తూ ఊరుకోబోమన్నారు. బీఆర్ఎస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, నవీన్ రెడ్డి, నరేశ్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

వారసంత ప్రారంభం



ముస్తాబాద్: మండలంలోని పోతుగల్‌లో వారసంతను బుధవారం ప్రారంభించారు. రైతులు పండించిన తాజా కూరగాయలను ప్రతి బుధవారం నిర్వహించే వారసంతలో విక్రయిస్తారని గ్రామస్తులు పేర్కొన్నారు. రైతులు పోతుగల్ బస్టాండ్‌లో వారసంత ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు.

పట్టించుకోకుంటే ప్రమాదమే!





సిరిసిల్ల: గంభీరావుపేట మండలకేంద్రంలోని నమాజ్ చెరువు మెయిన్ రోడ్డు ఆనుకొని విద్యుత్ సబ్ స్టేషన్ ఉంది. స్థానికులు చెరువు కట్ట మీదుగా పొలాల వద్దకు వెళ్తారు. వరి కోత సమయంలో హార్వెస్టర్లు, గడ్డి ట్రాక్టర్లు, వడ్ల లారీలు ఈ మార్గంలో వెళ్తుంటాయి. కానీ విద్యుత్ తీగలు వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయి. 'సెస్' అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగల వద్ద అదనపు స్తంభాలు వేసి సరిచేయాలని, లేదా తీగలను పైకి లేపాలని, హార్వెస్టర్లకు తాకకుండా సరి చేయాలని గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ రాగిశెట్టి నారాయణ, పలువురు కోరుతున్నారు. విద్యుత్ అధికారులు పట్టించుకోకుంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆయన వివరించారు.



అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

సిరిసిల్ల కల్చరల్: ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా బుధవారం సినారె కళామందిరంలో జరిగిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ చేసిన కళాకారుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. జిల్లాకు చెందిన తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు, అలేఖ్య పుంజాల బృందం ఆటపాటలు, నాటికలతో అభివృద్ధి, సంక్షేమ పాలనను వివరించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

అధికారులకు సత్కారం



ఈవో, ఏఈవోలు శ్రవణ్, జయకుమారిని సన్మానిస్తున్న లలితా సేవాసమితి సభ్యులు

వేములవాడ: రాజన్న సన్నిధిలో సేవచేసే భాగ్యం లభించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని శ్రీలలితా సేవాసమితి సభ్యులు అన్నారు. గత నెల 2 నుంచి ఈనెల 1 వరకు రాజన్న ఆలయంలో రాష్ట్ర దేవాదాయశాఖ ఆదేశాల మేరకు నిర్వహించిన సామూహిక కార్తీకదీపోత్సంలో పాల్గొనడం సంతోషంగా ఉందని పేర్కొంటూ ఆలయ ఈవో వినోద్‌రెడ్డి, ఏఈవోలు శ్రవణ్, జయకుమారీని బుధవారం స్వామివారి ఓపెన్‌స్లాబ్‌లో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ సామూహిక కార్తీక దీపోత్సవంలో సేవా సమితి సభ్యుల సేవలు మరువలేనివన్నారు

సీఎం సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు



ఎల్లారెడ్డిపేట నుంచి తరలివెళ్తున్న మహిళలు



ఇల్లంతకుంట : సభకు తరలుతున్న మహిళా సంఘం సభ్యులు

బోయినపల్లి: పెద్దపల్లిలో జరిగే సీఎం రేవంత్‌రెడ్డి యువ వికాస నిరుద్యోగ విజయోత్సవ సభకు కాంగ్రెస్ మండల నాయకులు బుధవారం భారీగా తరలివెళ్లారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేశ్‌యాదవ్, వీసీ, వినోద్‌రెడ్డి, నాయకులు నల్ల మోహన్, మ్యాన కరుణాకర్ తదితరులు ఉన్నారు.

ఎల్లారెడ్డిపేట: పెద్దపల్లిలో ప్రజాపాలన విజయోత్సవాలు- యువవికాసంపై నిర్వహించిన సీఎం బహిరంగ సభకు మండలం నుంచి మహిళాసంఘాల సభ్యులు బుధవారం పెద్దఎత్తున తరలివెళ్లారు. మండలంలోని పలుగ్రామాల నుంచి మూడు ఆర్టీసీ బస్సుల్లో 150 మంది మహిళలు వెళ్లారు. ఏపీఎం మల్లేశం, సీసీలు,వీఏవోలు, మహిళ కానిస్టెబుళ్లు, సంఘాల సభ్యులు ఉన్నారు.

ఇల్లంతకుంట: సీఎం సభకు మండలంలోని పలుగ్రామాల నుంచి ఆర్టీసీ బస్సులో మహిళలు తరలివెళ్లారు. వంతడుపుల, తాళ్లపల్లి, ఇల్లంతకుంట, పెద్ద లింగాపూర్, రేపాక నుంచి ఆయాగ్రామాల మహిళాసంఘాల సభ్యులు తరలివెళ్లారు.

కేకేను విమర్శించే స్థాయి బీఆర్ఎస్ నాయకులకు లేదు



మాట్లాడుతున్న చుక్క శేఖర్

తంగళ్లపల్లి: కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే.మహేందర్ రెడ్డిని విమర్శించే స్థాయి బీఆర్ఎస్ నాయకులకు లేదని యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు చుక్క శేఖర్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. పదవులు ఉన్నా లేకపోయినా ప్రజల పక్షాన నిలిచిన నాయకుడు కేకే.మహేందర్ రెడ్డి అన్నారు. సమావేశంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎగుర్ల ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ నాయకులు గుగ్గిళ్ల అభినయ్ గౌడ్, బండి యోగి తదితరులు పాల్గొన్నారు.

ఆటోల బంద్‌ను విజయవంతం చేయాలి



గంభీరావుపేట: తమ సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆటోడ్రైవర్లు ఈనెల 7న చేపట్టనున్న ఆటోల బంద్ విజయవంతం చేయాలని కోరారు. అందుకు సంబంధించిన ప్రచార పోస్టర్లను మండలకేంద్రంలో బుధవారం విడుదల చేశారు. మహాలక్ష్మీ స్కీంతో ఆటో డ్రైవర్ల జీవితాలు ఆగమయ్యాయని, రోజువారీ రూ. 200 కూడా లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో డ్రైవర్లకు రూ. 12వేలు ఇవ్వాలని, రూ. వెయ్యి కోట్లతో ఆటో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మండలశాఖ అధ్యక్షుడు ఇబాదుల్లాఖాన్, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

అంతర్గత రోడ్ల నిర్మాణాలు పూర్తిచేస్తాం



ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, వీర్నపల్లి మండలాల్లో అంతర్గత సీసీరోడ్లకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య అన్నారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడారు. నియోజకవర్గం ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో మూడు మండలాల్లో మిగిలిన అంతర్గత రోడ్ల నిర్మాణాలు పూర్తి చేస్తామన్నారు. నాయకులు లక్ష్మారెడ్డి, రాంరెడ్డి, బాల్‌రెడ్డి, రాజేందర్, బాబు, రాములు, లింగం గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మురుగుకాలువలు శుభ్రం

సాక్షి స్పందన

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని కిషన్‌దాస్‌పేటలో పిచ్చి మొక్కలు, గడ్డితో పేరుకుపోయిన మురుగుకాలువలను బుధవారం అధికారులు శుభ్రం చేశారు. ×సాక్షి÷ దినపత్రికలో బుధవారం వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. గ్రామ పంచాయతీ సిబ్బందితో మురుగుకాలువలను శుభ్రంచేయించి వాటిని తొలగించినట్లు ఎంపీడీవో సత్తయ్య తెలిపారు. పరిసరాల పరిశుభ్రతపై పంచాయతీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

సంక్షిప్త వార్తలు

● **కార్యవర్గం ఎన్నిక**

వేములవాడరూరల్: వేములవాడ మండల ఫీల్డ్ అసిస్టెంట్ల కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కమిటీ (ఐఎన్‌టీయూసీ) అనుబంధం ఆధ్వర్యంలో మండల కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా పి.రమణ, గౌరవాధ్యక్షుడిగా బానయ్య, ఉపాధ్యక్షుడిగా మంద నారాయణ, ప్రధాన కార్యదర్శిగా బి.శ్రీనివాస్, కోశాధికారిగా రఘు, ప్రచార కార్యదర్శిగా కె.రమేశ్, ముఖ్య సలహాదారుగా యేసురత్నం , సహాయ కార్యదర్శిగా కిషన్‌నాయక్, సంయుక్త కార్యవర్గ సభ్యులుగా సీహెచ్.నవీన్, ఎస్.మల్లేశం ఎన్నికయ్యారు. ఎన్నికై న కార్యవర్గాన్ని పలువురు అభినందించారు.

● **సీఎం కప్ నిర్వహణపై అవగాహన**

గంభీరావుపేట: సీఎం కప్-24 పోటీల నిర్వహణపై అధికారులకు అవగాహన కల్పించారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవో రాజేందర్, ఎంపీవో రాజేశ్వర్ పంచాయతీ కార్యదర్శులకు సీఎం కప్ నమోదు గురించి వివరించారు. పంచాయతీ స్థాయిలో 7,8న, మండల స్థాయిలో 10,2 తేదీల్లో, జిల్లా స్థాయిలో 16 నుంచి 21 వరకు పోటీలు ఉంటాయని తెలిపారు. పోటీల్లో పాల్గొనే వారు ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

● **కారు ఢీకొని వ్యక్తికి గాయాలు**

ఇల్లంతకుంట : మండలంలోని పొత్తూరులో జరిగిన రోడ్డు ప్రమాదవంలో ఒకరికి తీవ్రగాయాలయ్యాయి. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... పొత్తూరుకు చెందిన ఆకుల తిరుపతి (35) బైక్‌పై వెళ్తుండగా కారు ఢీకొనడంతో గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం కరీంనగర్‌లోని ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

● **యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడిగా శేఖర్**

తంగళ్లపల్లి: యూత్ కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ అధ్యక్షుడిగా మండలకేంద్రానికి చెందిన సీనియర్ యూత్ కాంగ్రెస్ నాయకుడు చుక్క రాజశేఖర్ రెండోసారి విజయం సాధించారు. బుధవారం జరిగిన ఎన్నికల్లో ముస్తాబాద్‌కు చెందిన మహేశ్ రెడ్డిపైన 1500 ఓట్ల మెజారిటీతో గెలుపొందినట్లు రాజశేఖర్ తెలిపారు.

● **యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా నరేశ్**

ముస్తాబాద్: మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా రంజాన్ నరేశ్ ఎన్నికయ్యారు. జిల్లా యువజన శాఖ ఉపాధ్యక్షుడిగా అరుట్ల మహేశ్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా తాళ్ల విజయ్‌రెడ్డి ఎన్నికయ్యారు. వీరిని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు యెల్లా బాల్‌రెడ్డి తదితరులు అభినందించారు.

● **కోనరావుపేట వైద్యాధికారిగా సురేశ్**

కోనరావుపేట: మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో రెండో వైద్యాధికారిగా సురేశ్ బుధవారం విధుల్లో చేరారు. నూతన వైద్యాధికారిగా పీహెచ్‌సీ డాక్టర్ వేణుమాధవ్, సీహెచ్‌వో కృష్ణమూర్తి పుష్పగుచ్ఛం అందించారు. ఇక్కడ సూపర్‌వైజర్ రషీద్, ఏఎన్‌ఎంలు ఉన్నారు.

● **దరఖాస్తులకు ఆహ్వానం**

రుద్రంగి: మండలకేంద్రంలోని కేజీబీవీలో ఖాళీగా ఉన్న సీఆర్‌టీ-హిందీ, పీజీ సీఆర్‌టీ-తెలుగు ఉద్యోగాలకు ప్రస్తుత విద్యా సంవత్సరానికి అతిథి ఉపాధ్యాయులుగా పని చేసేందుకు జిల్లాకు చెందిన ఆసక్తిగల మహిళా అభ్యర్థులు శుక్రవారంలోగా దరఖాస్తు చేసుకోవాలని కేజీబీవీ ఎస్‌వో మంకు వనిత ఒక ప్రకటనలో తెలిపారు.

● **అయ్యప్ప మహాపడిపూజ**

కోనరావుపేట: మండలంలోని నాగారం గ్రామంలో అయ్యప్ప దీక్షాపరుల ఆధ్వర్యంలో మహాపడిపూజ నిర్వహించారు. గ్రామానికి చెందిన తీగల ప్రభాకర్‌గౌడ్ ఇంట్లో జరిగిన పడిపూజ గురుస్వామి విద్యాసాగర్ ఆధ్వర్యంలో జరిగింది. గురుస్వాములు రమేశ్, విశ్వనాథం, కల్లూరి రాజు, ఎర్రం శంకర్, అయ్యప్ప దీక్షాపరులు, తదితరులు పాల్గొన్నారు.

● **విద్యార్థులకు న్యాస్ పరీక్ష**

వీర్నపల్లి: విద్యార్థుల్లో సామర్థ్యాలు పరీక్షించేందుకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న న్యాస్ పరీక్షను బుధవారం మండలంలో నిర్వహించారు. మండలకేంద్రంలోని కేజీబీవీ, ఆదర్శపాఠశాల, ప్రాథమిక పాఠశాల్లో 3,9 తరగతులకు చెందిన 90 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించినట్లు మండల విద్యాధికారి తుమ్మ శ్రీనివాస్ తెలిపారు. వీరివెంట మండల పరిశీలకులు కులేరి ప్రేమ్‌సాగర్, నాగిల్ల రమేశ్, తుకారాం వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట మండలంలో..

ఇల్లంతకుంట: మండలంలోని పలు పాఠశాలల్లో న్యాస్ పరీక్షలు పరక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పరీక్షలకు పరిశీలకులుగా ఐరెడ్డి ప్రదీప్‌రెడ్డి, యాదరవి, చెక్కిళ్ల నాగరాజు, మహేశ్ చంద్ర జగన్మోహన్ రెడ్డి వ్యవహరించారు. విద్యార్థుల సామర్థ్యాలు వెలికితీసేందుకు ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



ముస్తాబాద్: మండలకేంద్రంలో తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లాలంటే అర్జీదారులు జంకుతున్నారు. మెయిన్ రోడ్డు నుంచి తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లే చిన్న ఇరుకు రోడ్డుతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రెవెన్యూ కార్యాలయం ఎదుట వాహనాలు పార్కింగ్ చేయడం కష్టంగా మారింది. రోజు 15కు తగ్గకుండా రిజిస్ట్రేషన్లు కావడం, ఇతర కక్షిదారులు వందలసంఖ్యలో రావడంతో ఇరుకు రోడ్డుతో ఇక్కట్లు పడుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి : సురేశ్, తహసీల్దార్, ముస్తాబాద్, సెల్ నెంబర్:7337454446

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

సీఎం కప్ పోటీల్లో పాల్గొనాలి



మాట్లాడుతున్న జెడ్పీ సీఈవో వినోద్

బోయినపల్లి: సీఎం కప్-2024 పోటీల్లో మండలంలోని యువతీ, యువకులు పాల్గొని విజయవంతం చేయాలని జెడ్పీ సీఈవో, మండల ప్రత్యేకాధికారి అయిన ఎస్. వినోద్ పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం సీఎం కప్ మండల స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈవో మాట్లాడుతూ ఈనెల 7,8న గ్రామ స్థాయి, 10,12 తేదీల్లో మండలస్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంపీడీవో భీమ జయశీల, ఎస్సై దూలం పృథ్వీధర్, ఎంఈఓ శ్రవణ్‌కుమార్, పీడీ, పీఈటీలు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

కోనరావుపేట: మండలకేంద్రానికి 108 అంబులెన్స్ మంజూరు కావడంతో హర్షం వ్యక్తంచేస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చిత్రపటానికి కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్‌పాషా ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో రాస రవీందర్‌రెడ్డి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నూతన భవన నిర్మాణమెప్పుడో?

- శిథిలావస్థలో రుద్రంగి ప్రభుత్వ జూనియర్ కళాశాల
- తరగతి గదుల్లో కిటికీల్లేవు
- ప్రహరీ లేక పందులు, విష పురుగుల సంచారం
- నూతన భవనం నిర్మించాలని డిమాండ్



రుద్రంగి జూనియర్ కళాశాల భవనం

రుద్రంగి: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం శిథిలావస్థకు చేరింది. ఎప్పుడు కూలుతుందోనని విద్యార్థులు భయంభయంగా చదువును కొనసాగిస్తున్నారు. తరగతి గదులకు కిటికీలు లేకపోవడం, వర్షంపడితే నీరంతా తరగతి గదుల లోపలికి వస్తోందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కళాశాల భవనం పెచ్చులూడి ప్రమాదకరంగా మారడంతో కొత్తగా విద్యార్థులను చేర్పించేందుకు వచ్చే విద్యార్థుల తల్లిదండ్రులు చందుర్తి, కోరుట్ల, వేములవాడలోని కళాశాలలకు వెళ్తున్నారు. పేరుకే కళాశాల ఉందని, ఇందులో ఎలాంటి వసతులు లేవని వారి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులకు పలుసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికై నా స్పందించి నూతన కళాశాల భవన నిర్మాణానికి నిధులు మంజూరుచేసి పనులు ప్రారంభించాలని వారు కోరుతున్నారు.

విష పురుగులకు నిలయంగా..

చుట్టూ ప్రహరీ లేకపోవడంతో కళాశాలలోకి పందులు, పాములు వంటి విష పురుగులు లోపలికి వస్తున్నాయని విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. రాత్రి సమయంలో మందుబాబులకు కళాశాల అడ్డాగా మారింది. అక్కడే సీసాలు పడేసి పగులగొడుతున్నారు. కళాశాలలో సైన్స్ ల్యాబ్, పరికరాలు లేవు. దీంతో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించలేకపోతున్నారు.

200 మందికి పైగా విద్యార్థులు..

రుద్రంగికి చుట్టుపక్కల మానాల, కలికోట, అంబారిపేట, తుర్తి, కొత్తపేట, ఇప్పపెల్లి, లింగంపేట, మల్యాల, కట్ట లింగంపేట గ్రామాల నుంచి పెద్దసంఖ్యలో విద్యార్థులు ఈ కళాశాలకు వచ్చే అవకాశం ఉంది. కానీ భవనం శిథిలావస్థలో ఉండడం, వసతుల లేమితో తమ పిల్లలను ఈ కళాశాలలో చేర్పించేందుకు తల్లిదండ్రులు విముఖత చూపుతున్నారు. ప్రస్తుతం కళాశాలలో 200 మందికి పైగా విద్యనభ్యసిస్తున్నారు. వీరందరికీ సరిపడా తరగతి గదులు లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు.

ఏళ్లుగా ఇదే పరిస్థితి..

కళాశాల భవనం కొన్నేళ్లుగా శిథిలావస్థకు చేరుకోవడంతో విద్యార్థులు చదువుకునేందుకు ఇక్కట్లు పడుతున్నారు. అయినా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. కళాశాల భవనం కూలిప్రమాదం జరిగితే పోతే స్పందించరా అంటూ వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పుస్తకాలు తడుస్తున్నయ్..



కళాశాల భవనం శిథిలావస్థకు చేరడంతో కళాశాలకు రావాలంటే భయం వేస్తోంది. కిటికీలు, తలుపులు లేకపోవడంతో వానొస్తే తరగతి గదులలోకి వర్షపు నీరు వస్తోంది. పుస్తకాలు, ఫర్నీచర్ తడుస్తున్నాయి.

– ప్రియాంక, విద్యార్థిని, ప్రభుత్వ జూనియర్ కళాశాల

అధికారులు స్పందించాలి



ప్రభుత్వ జూనియర్ కళాశాల శిథిలావస్థకు చేరుకుంది. ప్రమాదం జరగక ముందే అధికారులు స్పందించి నిధులు మంజూరు చేయాలి. నూతన కళాశాల నిర్మించి విద్యార్థుల ఇబ్బందులు తొలగించాలి.

– మధువాణి, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్

నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్

ముస్తాబాద్: నిరుపేదలకు వరం సీఎం సహాయనిధి అని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి అన్నారు. ముస్తాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం 45 కుటుంబాలకు రూ. 22లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు.